# ✶ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction, opp.L.V.Prasad Eye institute, Visakhapatnam - 40

Postal Regd. No. VSP-142/07-09
RNI APTEL /2006/17980

# క్రైస్తవనాడు

## ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం | సంపుటి : 2 | సంచిక : 19 | ఎడిటర్ : వై. కనకరాజు | 2008 మే 16-31 | పేజీలు : 8 | వెల : రూ. 5/-

**✶రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.**

**✶ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు.**




**✶ మమ్మును, మా దేశాన్ని తన ఉగ్రతపాలు కాకుండా చూస్తున్న "లయకర్తయైన మా దేవునికి స్తోత్రము"**

ప్రియమైన దేవునివారలారా!

మానవచరిత్రలో అనేక దేశాల్ని, జాతుల్ని లేక కొన్ని మతాల్ని లయం చేద్దామన్న ఉద్దేశంతో దండయాత్ర చేసిన రాజులు కలరని మనం పాఠాలుగా చదువుకున్నాం, ఎందరో రాజులు పూర్వదినాల్లో ప్రపంచాధిపత్యం సాధించాలని ఉవ్విళ్ళూరారని మనకు తెలుసు. మన దేశంపైనా క్రీస్తు పూర్వంనుండి క్రీస్తుశకం 1970 వరకేమిటి 90 దశకాల్లో కూడా విదేశీదండయాత్రలు జరిగాయి. అయినా మనదేశం ఎవరివశం కాలేదు. మన సంతతి లయం కాలేదు. మనవలే ప్రపంచంలో అనేక ఇతర దేశాలు కూడా ఇటువంటి దండయాత్రలను ఎదుర్కొన్నవే. అయినా ఆయాదేశాలు వాటికి సంబంధించిన మానవ జాతులు లయం కాలేదని మనం ఎరుగుదుము. చరిత్రలో మనదేశానికున్న ప్రాముఖ్యతేంటంటే... క్రీస్తుపూర్వం నుండి క్రీస్తుశకం ఇప్పటివరకు దేశ విస్తీర్ణం విస్తరించుటకు ఇతరదేశాలతో మనదేశం యుద్ధం చేసి దురాక్రమణ చేసినట్లు కానరాదు. ఇది మనదేశ ప్రజల ఆధ్యాత్మిక చింతనను, పరులయెడలను వారి స్వాస్థ్యముల యెడల మనకు గల గౌరవాన్ని లోకానికి చాటిచెపుతుంది. అట్టి దేశంలో మనల్ని జన్మింపజేసిన దేవునికి స్తోత్రములు.

సృష్టి లయమవాలన్నా, మానవజాతి లయమవాలన్నా అది ఒక్క పరమాత్మునివల్లే అవుతుందని బైబిలు చెబుతుంది.

**✶ ఏమియు విడవకుండ భూమిమీదనున్న సమస్తమును నేను ఊడ్చివేసెదను; ఇదే యెహోవా వాక్కు. మనుషులనేమి పశువులనేమి నేను ఊడ్చివేసెదను; ఆకాశపక్షులనేమి సముద్ర మత్స్యములనేమి దుర్జనులనేమి వారు చేసిన అపవాదములనేమి నేను ఊడ్చివేసెదను; భూమిమీద ఎవరును లేకుండ మనుష్యజాతిని నిర్మూలము చేసెదను; ఇదే యెహోవా వాక్కు.**

మహా జలప్రళయంతో ఈ భూమి నాశనమయిందని అనేక దేశాల్లో దీనికి ఆధారాలు లభ్యమవుతున్నట్లు ఈ మధ్యకాలంలో తరచూ వింటున్నాం. ఇందుకు చాలా మతాలకు సంబంధించిన గ్రంథాల్లో కూడా ఆధారాలున్నాయని తెలుస్తోంది. ఇదే విషయాన్ని క్రైస్తవేతర ఆధ్యాత్మిక వాదులు కూడా చెబుతుంటారు. మునపటి చరిత్రలో కూడా దీనికి నిదర్శన ముందంటున్నారు. ఏదేమైనా ఆధ్యాత్మిక వాదులైనా. శాస్త్రవేత్తలైనా ఈ విషయాన్ని ఏకగ్రీవంగా ఒప్పుకుంటున్నారు. అందువల్ల భూమి పూర్వకాలంలో జలప్రళయానికి లోనైందని నమ్మొచ్చు. జలప్రళయాలైనా, అగ్ని పర్వతాలు బ్రద్దలగుటైనా ప్రకృతివల్లే సంభవం. ప్రకృతి సంభవాలైన వీటివల్ల మానవజాతైనా సృష్టైనా సమూలనాశనం జరిగి లయమగుటకు అవకాశముంది. జల ప్రళయాన్ని గూర్చి బైబిలేమంటుందో చూద్దాం.

**✶సముద్రజలములను పిలిచి వాటిని భూమి మీద ప్రవహింపజేయువాడును ఆయనే.**

చూశారా! దేవుని శక్తిని బైబిలెలా తేటతెల్లం చేస్తుందో! భూగోళాన్ని నాశనం చేయగల అణుబాంబులు తగినన్ని దేశాలవద్ద ఉన్నాయని, అవి పేలితే భూప్రపంచం భస్మీపటలంకాకతప్పదని చెబుతుంటారు. ఇది జరిగేపనికాదని మనం విశ్వసించవచ్చు. ఎందుకంటే ప్రజలకు తెలుసు అదే జరిగితే ఎవరూ మిగలరని. కాబట్టే అనుదినం ప్రపంచంలో గల దేశాలు ఒకదాన్ని మరొకటి గమనిస్తూనే ఉన్నాయి.తగిన హెచ్చరికలు చేస్తూ కట్టడి చేస్తున్నాయి.

(వచ్చేసంచికలో..)

పుచ్చుకొనుట కంటే ఇచ్చుట ధన్యతన్న వాక్యాన్ని నెరవేరుస్తూ
**ప్రేమతో చందాలు పంపి క్రైస్తవనాడును బలపరుస్తున్న మీకు మా వందనములు**

**తండ్రియైన దేవునికి, ప్రభువైన యేసుక్రీస్తుకే మహిమ కలుగును గాక!**




*ప్రభువునందు ప్రియులకు!*

**క్రైస్తవ కుటుంబాల నుండి ఇంతకు ముందెన్నడూ రానటువంటి వినూత్న పోకడలతో తెలుగు వారందరి ముందుకు త్వరలో రాబోతుంది "ఆశీర్వాదం" మాస పత్రిక. చదివిన వారందరు ఇంకొ కరికి తెలిపే విధంగా "ఆశీర్వాదం" ఉండాలనే మా ఆశ. మీరంతా సహకరిస్తే అదేమంత పెద్ద విషయం కాదు. అందుకు మీ ప్రార్థనా సహకారాలు ఎంతైనా అవుసరం. క్రైస్తవలోకం నుండి వస్తున్న అమూల్య మాస పత్రిక "ఆశీర్వాదం" అని మీరు చదివిన తర్వాత చెప్పక మానరు. ఇది నిజం. మా కొరకు ప్రార్థించండి.**

**దేవునికి స్తోత్రము**

## అన్ని కోస్తా జిల్లాల్లో నౌకాశ్రయాలు



కోస్తా జిల్లాలన్నింటిలోనూ పెద్ద నౌకాశ్రయాలు ఏర్పాటుచేస్తామని రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రకటించారు. రెండు మూడేళ్లలో వీటిని పూర్తిచేయడం ద్వారా రాష్ట్రం ప్రపంచ వర్తక వాణిజ్య కేంద్రంగా తయారవుతుందని ఆయన చెప్పారు. దీనితో ఆంధ్ర ప్రదేశ్ రూపురేఖలు మారిపోతాయని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. కృష్ణా జిల్లా బందరు పోర్టుపనులు, కృష్ణా విశ్వవిద్యాలయానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో బందరుకు వరాలు ప్రకటించడంతో పాటు, కోస్తా జిల్లాల అభివృద్ధిపై రాజశేఖరరెడ్డి మాట్లాడారు.

## గృహకల్ప పనులు ప్రభుత్వమే చేపట్టాలి

***విశాఖపట్నం, :*** రాజీవ్‌గృహకల్ప ఇళ్ల నిర్మాణానికి మూడు సంవత్సరాల క్రితం 15వేల ఇళ్లకు ముఖ్యమంత్రి మధురవాడలో శంకుస్థాపన చేశారని, కానీ 4640 ఇళ్లను మాత్రమే నిర్మించారని ఎపిసిఎల్‌సి అధ్యక్షుడు టి.శ్రీరామమూర్తి అన్నారు. లాటరీ పద్ధతిలో లబ్దిదారులకు కేటాయించినా మౌలిక వసతులు సదుపాయాలు కల్పించలేదని ఆయన విమర్శించారు. ఇంకా 9583 మందికి ఇళ్లు నిర్మించాల్సివుందని, మొదట పెంచిన ధరకు దరఖాస్తుదారులు అంగీకారం తెలుపుతూ పత్రాలు సమర్పించారని, అధికారుల నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం వల్ల నేటికీ ఇళ్ల నిర్మాణం జరగలేదని, ఇళ్ల ధర పెరగడానికి ప్రభుత్వానిదే బాధ్యతని ఆయన అన్నారు. 15వేల రూపాయల డిపాజిట్‌లు చెల్లించి మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ దరఖాస్తుదారులకు నేటికీ ఇళ్ల నిర్మాణం జరగలేదని శ్రీరామమూర్తి అన్నారు.

## ఎగవేతదారులపై దృష్టి సారించిన వాణిజ్య పన్నుల శాఖ

***మే 29, విశాఖపట్నం :*** వ్యాపారం పెద్ద ఎత్తున చేస్తూ పన్నులు ఎగ్గొడుతున్న వారిపై వాణిజ్య పన్నుల శాఖ తన దృష్టి సారించింది. రాష్ట్రంలోనూ ఇతర రాష్ట్రాల్లోనూ వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తూపన్నులు చెల్లించని వారిని గుర్తించే విధానాన్ని రూపొందించింది. అందుకై ఇప్పటికే జీ.ఎస్.ఐ. వ్యవస్థ అమలు చేస్తున్న ఈ శాఖ కొత్తగా ఆంధ్రప్రదేశ్ ఇన్ వాయిస్ మేచింగ్ సిస్టమ్ సాఫ్ట్‌వేర్‌ను తయారుచేసింది. దీంతో మంచి ఫలితాలు ఉండొచ్చని ఉన్నతాధికారుల భావన

## "రజనీకాంత్" ఇకపై ఓ పాఠ్యాంశం!

కేంద్ర సిలబస్ (సిబిఎస్ఇ) లో ఆరో తరగతి పుస్తకం నాలుగో అధ్యాయంలో "ఫ్రం బస్ కండక్టర్ టు ఫిల్మ్‌స్టార్" శీర్షికన పాఠ్యాంశం ఉంది. బస్ కండక్టర్‌గా ఉన్న శివాజీరావ్ సినీనటుడు రజనీకాంత్‌గా మారిన వైనమే పాఠ్యాంశం.

**MASTER'S COLLEGE OF THEOLOGY (MCT)**
**VISAKHAPATNAM**

*Affiliated to Senate of Serampore College (SSC)*

Offers Theological Education under *Vision Natives* ministry and trains Godly leaders to serve their nationals. Medium of study is English. Courses begin on June, 2008. Dedicated men and women above 18 years and qualified with pass in 10 +2 or its equivalent can apply.

**COURSES OFFERED**

| | | |
|---|---|---|
| బ్యాచలర్ ఆఫ్ థియాలజీ (బి.టిహెచ్.)<br>Bachelor of Theology (B.TH) | సిరంపూర్ డిగ్రీ<br>SSC Degree | 4 సంవత్సరాలు<br>4 Years |
| గ్రాడ్యుయేట్ ఇన్ థియాలజీ (జి.టిహెచ్.)<br>Graduate in Theology (G.TH) | యమ్‌సిటి డిగ్రీ<br>MCT Degree | 4 సంవత్సరాలు<br>4 Years |
| సర్టిఫికేట్ ఇన్ థియాలజీ (సి.టిహెచ్.)<br>Certificate in Theology (C.TH) | యమ్‌సిటి డిప్లొమా<br>MCT Diploma | 3 సంవత్సరాలు<br>4 Years |
| ఇంటిగ్రేటెడ్ బ్యాచలర్ ఆఫ్ డివైనిటి (బి.డి.)<br>Integrated Bachelor of Divinity (B.D.) | సిరంపూర్ డిగ్రీ<br>SSC Degree | 5 సంవత్సరాలు<br>4 Years |

For Application & Prospectus send Rs. 75/- M.O or Demand Draft to:

The Director, Master's College of Theology, 5 - 7 Kommadi Road, Madhurawada, Visakhapatnam - 530 041, Andhra Pradesh, South India, Phone : 0891-2739803 & 2526342. e - mail: mctvizag@sify.com.

# ✶ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం

**యలమంచిలి**

# ఆంధ్రా సెంటినరీ బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో
# ఒన్‌డే యూత్ రిట్రీట్


***యలమంచిలి మే 10 :*** వంద సంవత్సరాల చరిత్రున్న ఆంధ్రా సెంటినరీ బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో ఘనంగా ఒన్ డే యూత్ రిట్రీట్ జరిగింది. ఉదయం నుండి సాయంత్రం వరకు పరిసరప్రాంత సంఘాల యువత మధ్య ఆహ్లాదకర రీతిన ఆహ్వానించదగిన పోటీ జరిపిన విధానం అన్ని సంఘాలు


వేదికపై ఆహ్వానితులు....
ఇన్‌సెట్‌లో ఎడమనుండి వరుసగా కులపతి నీలిమ దంపతులు & కాపరి పి.పీటర్

అనుసరించ దగినదనుట అతిశయోక్తి కాదు. అతి చక్కని నిర్వహణా ఏర్పాట్లను సునాయాసంగా ఏర్పరచిన యువత ఉండుట ఆంధ్రా బాప్టిస్ట్ సెంటినరీ చర్చి యలమంచిలి వారికే సొంతమా అన్పించేట్లున్నాయి నాటి ఏర్పాట్లు. అదే విషయాన్ని ఆ యువతనడిగితే వారందరూ ఎంతో వినమ్రంగా తమ సంఘాధ్యక్షులైన బ్రదర్ టి.డి.యస్. కుమార్ తమను ఆవిధంగా నడిపించారని చెప్తారు. అన్ని విషయాల్లోనూ తమకు స్వాతంత్ర్య మిస్తూ దైవికంగా నడుపుతారని ఆయనను గూర్చి కితాబిచ్చారు. ఆ విధంగానే తమ కావరి జి. ఇశ్రాయేలు రాజు తమనెంత గానో ప్రేమిస్తారని చెప్పారు. నాటి కార్యక్రమానికి వాక్యం చెప్పుటకు మన్నామినిస్ట్రీ వైస్‌ప్రెసిడెంట్ & గాజువాక మన్నా చర్చి కాపరి పి. పీటర్ ఆహ్వానించబడ్డారు. ముఖ్య అతిధులు గా కులపతి నీలిమ దంపతులు విచ్చేసారు. వీరు తుని ప్రాంతంలో ప్రభు సేవ ఘనంగా జరుపుతున్న 'నాసా' సంస్థ డైరెక్టర్ మరియు తుని పరిసర ప్రాంతంలో బీదలను ఆదుకొని ఆదరించే డా.క్రిష్టోఫర్ ప్రేమదాస్ దంపతుల కుమార్తె అల్లుడు. కులపతి నీలిమ దంపతులు తమ సాక్ష్యాన్ని అందరితో పంచు కొన్నారు. యవ్వనకాలమందే ఉన్నత విద్యనభ్యసించిన వారై ప్రభువుకొరకు వారు తమ జీవితాల్ని సమర్పించు కొనుట నాడు కూటమికి హాజరైన యువ్వనస్థులను ఆలోచింపచేసింది. అటువంటి సమర్పణ జీవితం గల వారిని నాటి కూటమి ఆహ్వానించి 'ఒన్ డే యూత్ రిట్రీట్' కు వన్నె తెచ్చారు సంఘాధ్యక్షులైన బ్రదర్ టి.డియస్. కుమార్. నాడు హాజరైన యవ్వనస్థులు ఈ విషయమై బ్రదర్ టి.డి.యస్. కుమార్ ఆలోచనా విధానాన్ని ఎంతో అభినందిస్తూ చర్చించుకొన్నారు. కులపతి నీలిమ దంపతులు రాబోవు రోజుల్లో యలమంచిలిలో తమ


సేవాకార్యక్రమాలు ప్రారంభించాలనుకుంటున్నట్లు చెప్పారు. ప్రస్తుతం వారు నక్కపల్లి ప్రాంతంలో 'షీబా' సంస్థను ప్రభువు మహిమార్ధమై నడుపుతున్నారు. దంపతుల్లో కులపతి (డైరెక్టర్ న్యూలైఫ్ చిల్డ్రన్ హోమ్, వేంపాండు)తమ సాక్ష్యాన్ని వివరించారు. గాత్రంతో పాటు కొంత వాక్య వివరణ చేసారు నీలిమా కులపతి.

కులపతి నీలిమ దంపతులు యలమంచిలిలో నివాసం ఉండబోతున్నట్లు చెప్పారు. ఆంధ్రా సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో సభ్యులు కాబోతున్నామని నాటి యూత్ రిట్రీట్‌లో ప్రకటించారు. ఈ వయస్సునందే


బహుమతి ప్రధానోత్సవంలో ...
ప్రముఖ క్రైస్తవనాయకులు సుబ్బారెడ్డి, సంఘాధ్యక్షులు టి.డి.ఎస్.కుమార్ & విజేతలు

మీరంతా బలపడితే దేవుని కోసం ఏమైనా చేయగలరని ధైర్యపరచారు. అప్పుడే దేశమైనా, సంఘమైన బలపడుతుందని నీలిమాకులపతి చెప్పారు. ఉదాహరణగా సౌలు పౌలుగా మారి చేసిన సేవను గుర్తు చేసారు. మోషేను గూర్చి, సొలోమోన్ గూర్చి గుర్తుచేసి బలపరచారు. లోతు బార్య వెనక్కి తిరిగి ఉప్పుస్థంబమైనట్లు మనకు తెలుసు. ఆలాగుననే మనలో ఎవరైనా సేవలో ఉంటూ వెనక్కి తిరిగితే అక్కడితో ఆ సేవ ఆగిపోతుందని హితవు చెప్పారు. ఎస్తేరు ప్రార్ధనా జీవితం మనకాదర్శం కావాలన్నారు. ఒకరికి ఒకరు పోత్సహించుకోవాలని చెప్పారు. ఒకరియందొకరికి ప్రేమ ఉండాలని చెప్పారు. తమ తండ్రి మరియు నాసా సంస్థ డైరెక్టరు డా. సి.హెచ్. ప్రేమదాస్ బీదస్థితినుండి వచ్చిన వారేనని గుర్తుచేసుకున్నారు నీలిమా కులపతి. తమ సంస్థలను గూర్చి ప్రార్థనలలో గుర్తుంచుకోమని అందరికి తెలియజేసారు. వారెంతో ఉన్నత స్థితిలో నున్నను నాటి కార్యక్రమంలో ఎంతో తగ్గింపును కనబర్చారు నీలిమా కులపతి దంపతులు. నాడు కూడిన యవ్వనస్థులు వారిని, వారి సేవలను గూర్చి ఆలోచిస్తే తమ జీవితాల్లో ఎంతో బలపడుటకు అవకాశముందని అక్కడున్న పెద్దలు భావించారు. ఉదయకాల సమయాన కార్యక్రమం చివరన వాక్యోపదేశం మన్నా చర్చి కాపరి పి.పీటర్ చేసారు. ముందుగా ఆయన చెప్తూ వందసంవత్సరాల ఘన చరిత్రగల ఆంధ్రాసెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో బోధించుటకు అవకాశమిచ్చినందుకు సంఘాపెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఒక రకంగా ఇది భాగ్యమేనని చెప్పారు. ఆయన తన జీవితం ప్రభువులో ఎలా బలపడిందో గుర్తుచేసుకుంటూ వివరించారు. పూర్వం రోజుల్లో మిషనరీగా వచ్చిన వారెందరో మన భాషలు నేర్చుకొని పరిచర్య జరిగించారని గుర్తుచేసారు. నేడు తమ భాషలోనైనా పరిచర్య జరిగిస్తున్నారా అని ప్రశ్నించారు. బాషలు నేర్చుకొను అవుసరం మనకిప్పుడులేదు. మన బాషల్లోకే బైబిలు తర్జుమా చేయబడిందని చెప్పారు. యువ్వనస్థులైన మీరు యేసుకి మిమ్మును మీరు అప్పగించు కొంటే లోకానికి భయపడక్కరనలేదని చెప్పారు. అపుడు లోకమే మిమ్మల్ని చూసి భయపడుతుందని ధైర్యం చెప్పారు. దేవుడు బ్లెస్సింగ్స్ అన్ని కండిషన్లతోనే కూడుకొనే ఉంటాయి. ఫ్రీగా ఆయన ఏమి ఇవ్వడు. ఈ విషయం మీరు బాగుగా గుర్తుంచుకోవాలి. గిద్యోనును గుర్తుచేస్తూ 32 వేలమందిసైన్యంలో గిద్యోనుకు కేవలం 300 మందే యుద్ధం చేయుటకు మిగిలారు. వారితోనే దేవుడు గిద్యోనుకు విజయాన్ని ఇచ్చారు. అలాగే మీ వెనుక ఎవరున్నా లేకున్నా మీరు దేవుని యందుంటే మీకు విజయాన్ని దేవుడే అందిస్తాడని చెప్తూ బలపరచారు. అంతా నేనే చేసాను అనే అహంభావం మీకొస్తే దేవునికి దూరమైపోతారు జాగ్రత్త అని హెచ్చారించారు. మన జీవితాల్లో ఏ గొప్ప విషయమైన దేవుడే చేయించాడని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి.

గిద్యోనును కూడా చివరిదినాల్లో దేవునికి దూరమై 70 మంది కుమారుల్ని పోగొట్టుకున్నాడని ఎవర్ని మిగుల్చుకో లేక పోయాడని చెప్పారు. కాబట్టి మన యందు జరిగే ప్రతి కార్యం దేవుని కృపవల్లే జరుగుతుందని గుర్తుంచు కోండని చెప్తూ ముంగించారు మన్నా మినిస్ట్రీస్ వైస్ ప్రెసిడెంట్ మరియు కాపరి పి.పీటర్. తర్వాత ప్రేమ విందు ఏర్పరచారు సంఘపెద్దలు. తదనం తరం యవ్వనస్తుల మధ్య పాటల పోటీలు ఏర్పాటు చేసారు సంఘ పెద్దలు. పరిసరప్రాంత సంఘాల యవ్వనస్థులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేసారు. బహుమతులు ఇచ్చేందుకు ప్రముఖ క్రైస్తవ నాయకులు సుబ్బారెడ్డి విచ్చేసారు. ఎందరో కాపర్లకు, బీదలకు అనేక విధాలైన సేవచేస్తూ సహకరిస్తుంటారు క్రైస్తవనాయకులైన సుబ్బారెడ్డి దంపతులు. ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలను బలపర్చుటలో క్రైస్తవ నాయకులైన సుబ్బారెడ్డి దంపతులు ముందుంటారన్నది విశాఖలో ఎందరికో విదితమే. సాయంత్ర సమయంలో ఆయన వచ్చి బహుమతి ప్రదానం గావించి నాటి కార్యక్రమానికి వన్నెతెచ్చారని అందరూ ఎంతో సంతోషంగా చెప్పారు. విశాఖ జిల్లాలో సేవా పరిచర్యలో ఆయన్నె రుగని వారుంటా రన్నది అను మానమే. ఎందరో సేవకులు ఆయనవల్ల ఆదరణ పొందుతూ ఘనంగా సేవ చేయగలుగుతున్నామని సాక్ష్య మిస్తుం టారు. క్రైస్తవ నాయకులైన సుబ్బారెడ్డి దంపతులు వయస్సులో పెద్దవారైనను ప్రభుసేవా కార్యక్రమాల్లో ఎంతో చురుగ్గా పాల్గొంటూ మరెందరికో ఆదర్శంగా నిలుస్తారనే సాక్ష్యం బలంగా విన్పడుతోంది. బహుమతుల ప్రధానో త్సవానికి క్రైస్తవనాయకులైన సుబ్బారెడ్డి వచ్చి తమను ఎంతో బలపర్చారని బ్రదర్ టి.డి.యస్. కుమార్ ఆయన చేస్తున్న సేవలు చూపిస్తున్న ఆదరణను గుర్తుచేసుకొని కృతజ్ఞతలు చెప్పారు. అలాగుననే కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు చెప్పారు బ్రదర్ టి.డి.యస్.కుమార్. నాటి కార్యక్రమంలో మీ క్రైస్తవనాడు ఎడిటర్ కూడా పాల్గొన్నారు. మెత్తానికి ఆ రోజు కార్యక్రమమంతా ఒక క్రమంలో ప్రభువును మహిమ పరచే విధంగా జరిగింది. పెదగుమ్ములూరు బాప్టిస్టు చర్చి యూత్ నాడు పాటల పోటీలో మెదటి బహుమతి పొందింది. ఆశీర్వాదాలతో సాయంత్రం కార్యక్రమాన్ని ముగించి వందనసమర్పణ చేసారు.


హాజరైన యూత్...
ఇన్ సెట్లో ఎడమనుండి వరుసగా ప్రముఖ క్రైస్తవనాయకులు సుబ్బారెడ్డి, సంఘాధ్యక్షులు టి.డి.ఎస్.కుమార్ & సంఘకాపరి ఇశ్రాయేలు

---

న్యూస్ మేటర్ చదివేటప్పుడు

## మినిస్ట్రీల అధిపతులు & నాయకులు ఇది గమనించాలి!

*ప్రభువునందు ప్రియులకు,*

క్రైస్తవనాడులో వ్రాయబడుచున్న వివరణలకు సంబంధించిన రాతల్లో ఎవరిని గూర్చైన మర్యాద కనబడుతుంది. అయితే గ్రహింపులేని వారు వాటిని దోషాలుగా భావిస్తున్నారని తెలుస్తోంది. ఆలాగైతే అది వారి అవగాహనా లోపమేగాని క్రైస్తవనాడు వివరణల్లో దోషం కాదని తెలియజేస్తున్నాం. మా వివరణ.. మా శైలి... ఎంతో చక్కగా హృదయాన్ని తాకుతోందని ఆంధ్రా అంతటి నుండి ఎందరో కితాబిస్తున్నారు వారికి మా కృతజ్ఞతలు.అతి మర్యాదలకు అలవాటు పడినవారికే మా వివరణలో మర్యాద తక్కువైందని అన్పించవచ్చు! ఏదైనా అడ్వర్టైజ్ మెంట్ వేసినపుడు వారికి సంబంధించిన వారు "అతిమర్యాద" పాటిస్తారు. అదే 'న్యూస్ మేటర్' వ్రాసినపుడు 'అతిమర్యాద' పదాలు వాడుట ఎక్కడా కానరాదు. అందువల్ల క్రైస్తవనాయకులైనా మరెవరైనా పేపరు చదువునపుడు అది అడ్వర్టైజ్‌మెంటా లేక న్యూస్‌మేటరా అని తప్పక చూడాలి.

*ఉదాహరణగా.....*

అడ్వర్టైజ్‌మెంట్‌లో ఎవరిని గూర్చైనా వ్రాయునప్పుడు మన నాయకులు "రెవ. డా. జాన్‌వెస్లీ గారిచే ప్రారంభోత్సవం జరుగును " అని ఉన్నదనుకోండి. అదే న్యూస్‌మేటరైతే "ప్రముఖ క్రైస్తవనాయకులు జాన్‌వెస్లీ ప్రారంభిస్తారు" అని వ్రాస్తాం. రచయితలు ఎవరి శైలిని బట్టి వారు వ్రాస్తారు. అయితే ఇక్కడ పేరుచివరన 'గారు' వాడకపోతే వారిని ఏకవచనంతో సంభోదించినట్టా? అట్లనరాదు సుమా!

ఇక్కడ " క్రైస్తవనాయకులు" అనే మర్యాద పూర్వక పదం పేరుకు ముందే వాడబడింది. అక్కడ "నాయకుడు" అని ఏకవచనం వాడబడలేదు. అలాగే వచనం చివర్లో "ప్రారంభిస్తారు" అని వ్రాస్తే మర్యాదిచ్చినట్లే "ప్రారంభిస్తాడు" అని వ్రాస్తే ఏకవచనం వాడినట్లు. కాబట్టి పత్రికల్లో వాడే చెప్పారు, చేస్తారు, చూస్తారు, మొదలగు పదాలు మర్యాదకు సూచికలు. "చెప్పాడు, చేస్తాడు, చూస్తాడు" అని వ్రాసే ఏక వచన ప్రయోగాలు అమర్యాదగా కన్పడతాయి కాబట్టి సాధారణంగా వాడరు.

ఈ మధ్యకాలంలో మేము వ్రాసిన ఒక వివరణ ఆంధ్రాలో అనేక ప్రాంతాలవారిని అలరించగా దానికి సంబంధించిన వారికి కించిత్ బాధ కల్గించినట్లు వినికిడి. న్యూస్ మేటర్ చదివే విధానంలో అవగాహన లోపం వల్ల ఆవివరణను వారు సరిగా గ్రహించలేదని మాకు తోచింది. ఇదే విధంగా ఇంకెవరైనా న్యూస్ మేటర్ చదివేటప్పుడు అలా భావించుటకు అవకాశముండొచ్చు అనే ఉద్ధేశ్యంతో ఈ వివరణ ఇచ్చాం. క్రైస్తవనాడు ఎవరి పరిచర్యా వివరాలు వ్రాసినా అవి చదివిన మరేనుకులు పురిగొల్పబడి అటువంటి కార్యాలు క్రీస్తుమహిమకొరకై మరెక్కువ చెయ్యాలని ఆశిస్తుంది. అది క్రైస్తవనాడు మొదటి నుండి పాటిస్తున్న ఒరవడి.ఎందుకంటే మన ప్రభువైన యేసుక్రీస్తు ఆనాడు చేసిన సేవ అప్పటివారిచే వ్రాయబడి బైబిలుగా మనకు ఇవ్వబడింది. మనం క్రైస్తవులం అయ్యామంటే ఆయా రచనలే కారణం. అట్టి విధంగానే దేవుని మహిమ ఘనతా ప్రభావములు లోకానికి తెలియజేయుటకు సహోదరులు చేసే సేవలు క్రైస్తవనాడు ప్రచురిస్తుంది. ఇట్టి ధన్యతను మాకుటుంబానికి , మాజతపనివారలకు ఇచ్చిన దేవునికి స్తోత్రము.

ప్రియులారా! మాకొరకు మా పరిచర్యలకొరకు రాబోవు "ఆశీర్వాదం మాసపత్రిక" ఆవిష్కరణ కొరకు ప్రతేక కార్యలయం కొరకు మీ మీ ప్రార్ధనలలో గుర్తుంచుకుంటారు కదూ...


వై. కనకరాజు


## క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు

| B&W | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,500/- |
| CENTRE PAGES | 5,000/- | 2,800/- | 1600/- |
| REAR PAGE | 8,000/- | 3,500/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 5,000/- |
| CENTRE PAGES | 8,000/- | 4,500/- | 2,500/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,500/- |

ఫోన్స్ : 9346960601,9849134647
9393121588, 9866113513


గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి,భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.

**గమనిక**
✶ గుర్తువున్న వచనాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌లోనివి.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి :2 సంచిక :19 మే 16-31, 2008

# ఇరుకుద్వారం

**✶ ఇరుకుద్వారమున ప్రవేశింపపోరాడుడి.**

సత్యమును మాత్రమే ప్రేమిస్తూ జీవిస్తే...... ఆ ద్వారం ఇరుకంటుంది బైబిలు. అసత్యాన్ని అనుసరిస్తే ఆ ద్వారం విశాలమంటుంది అదే బైబిలు. విశాలమంటే... లోకంమంతా అందున్నదంతా మనదే అన్పిస్తుంది. దాన్ని పొందినకొలదీ ఆశతీరదు, కోరికచావదు. తన మన తేడాలను పట్టించుకోనివ్వదు. తుదకు దాన్ని వెంబడించువారిని అదే లోకంలో తమ ఉనికిని చెప్పుకోలేని స్థితికి దిగజారుస్తుంది. అప్పుడు తెలుస్తుంది విశాలద్వారం యొక్క నిజస్వరూపం. దేవుని సేవకుల్లో అనేకులు ఇట్టి మార్గాన్ని అనుసరించే తమ జీవన విధానమిది అని లోకానికి చెప్పుకోలేని స్థితిలో ఉన్నారని బహిరంగ చర్చలే విశ్వాసుల్లో జరుగుతున్నాయి. సేవకులైనా విశ్వాసులైనా మా ఆదాయం ఇలా వస్తోందని లోకానికి ఘనంగా చెప్పుకోగల స్థితిలో ఉండాలి. తద్వారా సేవ చేయగలుగుతున్నామని చెప్పగలగాలి. ఇంతకుమించి మరేవిధంగానైనా "సేవలు" చేస్తున్నామని ఎవరైనా చెప్పుకుంటుంటే వారికి ప్రభువుకి ఏమాత్రం సంబంధంలేదని బైబిలు పండితులు ఘంటాపథంగా చెప్తుంటారు. ఎందుకంటే ప్రభువుమార్గం తిన్నని మార్గం. అది లోకవిధితం. ఎందరికో ఆమోదయోగ్యం. అందరికి అనుసరణీయం. అట్టి గొప్ప సత్యమార్గాన్ని అనుసరిస్తున్నామని చెప్పుకొనువారి జీవితాలు రహస్యమైతే ఎలా? అని అనేకుల ప్రశ్నకు వారేమి జవాబు చెప్తారు. ఆదాయాలు రహస్యం. జీవితాలు రహస్యం. పరిచర్యలు రహస్యం. ఇలాగేనా యేసుక్రీస్తు సేవ చేసింది? అన్నీ అందరికీ కనబడునట్లు బహిరంగంగానే జరిగించిన ప్రభువు పరిచర్యనేనా వీరు సాగిస్తోంది? అలా అని వారు చెప్తే మనం నమ్మొచ్చా? ఇలాంటివెన్నో ప్రశ్నలు నేడు ఆంధ్రా అంతటా విన్పడుతున్నాయి. దీనంతటికి కారణం ఇరుకుద్వారమున అనేకులు ప్రవేశింపలేకపోవుటయేకదా? ఆలోచించాలి! ఇరుకు ద్వారంలో ప్రవేశించి దేవుని మార్గాన్ని అనుసరించే క్రీస్తు శిష్యులను గూర్చి బైబిల్లో వ్రాయబడింది నిజం. వారు పడిన ప్రయాసలే బైబిల్లో మనకన్ని చోట్లా కన్పడుతుంటాయి. కాబట్టే వారి పేరు తలంచకుండా పలుకకుండా బైబిలును బోధించుట కష్టం. అది దేవుడు వారికిచ్చిన మహిమంటే కాదనగలవారెవరు? ఆలోచించాలి! నేడు కోట్లాది రూపాయలు క్రీస్తు పేరున ఆర్జించి ఆస్తులుగా మార్చుకుంటున్న వారెవరికైనా అట్టి మహిమ ఉందంటారా? వస్తుందంటారా! వారిజీవన యాత్ర ముగిసిన తర్వాత ఏతరం గుర్తించుకుంటుంది. వారిని మరచిపోరంటారా! ఒకవేళ గుర్తుంచుకుంటే అది వారి కుటుంబస్థులే అయుంటారేమో?! వారైనా కొన్నాళ్ళే అదీ రెండు మూడు తరాలు గుర్తుంచుకొనుట కష్టమే. ఈ విషయం ఇప్పటికే ఎందరో సేవకుల జీవితాల్లో సాక్ష్యంగా నిరూపించబడిందని తెలియని వారుండుట బహుకష్టం. నిజమార్గం అనగా ఇరుకుద్వారమున ప్రవేశించిన పూర్వపుతరం వారెందరో నేడు లోకంలో బహుఘనంగా క్రీస్తువారిగా గుర్తించబడుతున్నారు. ఉదాహరణగా అట్టి వారిలో సాధుసుందర్ సింగ్ ఒకరు. సాదుసుందర్‌సింగ్‌ను గూర్చి తెలియని క్రైస్తవులుంటారననది అనుమానమే. ఆయన ప్రవేశించినది ఇరుకుద్వారం. అందుకే దేవుడాయనకు అట్టి మహిమనిచ్చారు. ఆయన తన జీవితయాత్రలో క్రీస్తును కూర్చుకొన్నారే గాని ఆస్తిని కాదని ఎందరో ఆయనను గూర్చి ఘనంగా చెప్తుంటారు. అందుకే ఆయనకామహిమ. దేవునికి స్తోత్రము. ప్రియులారా! మీరే ద్వారమున ప్రవేశించుట కిష్టపడ్తున్నారు ఇరుకా లేక విశాలమా? ఆలోచించి ప్రవేశించండి.

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును.........మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

మీ ఉత్తరాలు పంపాల్సిన చిరునామా
Y.KANAKA RAJU
POST BOX - 1635, AKKAYYAPALEM
VISAKHAPATNAM-530 016

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

## భూమిని గూర్చి

దేవుని మాట... శాస్త్రజ్ఞుల మాట..

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.

బైబిల్ × సైన్స్ 29

**✶ నీవు భూమిని స్థాపించితివి అది స్థిరముగా నున్నది సమస్తము నీకు (దేవునికి) సేవచేయుచున్నవి.**

*(గతసంచిక తరువాయి....)*

కరువులు భూకంపాలు దేవుడు వాటిని "రెడ్ అలర్ట్" గా ప్రపంచానికి ప్రకటిస్తున్నారు. నాశనమైపోవటానికి ఎంతో దూరం లేదని చెప్తున్నారు. అందునుబట్టి ముందుగా జాగ్రత్త పడాలని దేవుడు ఆశిస్తున్నారు. ఎందుకంటే ఏ దిక్కులేనప్పుడు దేవుడే దిక్కుకదా. నశించుచున్నవారికి తెలియజేయటానికి మనుష్యులను కూడా ఏర్పాటు చేసుకుని ప్రకటింపజేస్తున్నారు. వారిమాటలలో ఎంత నిజం ఉందోనని ఆలోచించకుండా వారి మాటలు మనలను నొప్పిస్తే వారిని కొట్టడమో, తిట్టడమో లేక చంపడమో చేస్తుంటాం. ఈ విషయాన్ని కూడా దేవుడు తన బైబిల్‌లో వ్రాయించి ఉంచారు....

**✶ మీరు నా నామము నిమిత్తం సకల జనములచేత ద్వేషింపబడుదురు.**

చూసారా దేవుని కోసం చెప్పేవారిని సకలజనులు ద్వేషిస్తారని తన జ్ఞాన గ్రంధమైన బైబిల్‌లో దేవుడు తన ప్రియకుమారులైన క్రీస్తువారి మాటలలో చెప్పించారు. నేడు ఇదే జరుగుచున్నది. లోకంలో ధనం ఎలా సంపాదించాలి అన్న విషయంలో మనుష్యులు ఎన్నో సూచనలు సలహాలు ఇస్తూ ప్రోత్సహిస్తుంటారు గాని అవి మనలను చివరకు నాశనానికి తీసుకువెళ్తాయని తెలిసినా వాటిని శ్రద్ధగా వింటుంటారు. దేవుని గురించి ఎవరైన వచ్చి దేవుని మాటలు చెప్తాం అంటే ఖాళీలేదనో, తరువాతరండనో చెప్పి ముష్టివాడిని తోలివేసినట్లు తగిలేసారు. ఇవ్వన్నీ చూసి దేవుడు ఊరుకుంటారని, మర్చిపోతారని అనుకుంటే పొరపాటే. ఎందుకంటే దేవుడు ప్రతి విషయాన్ని గుర్తుంచుకుంటారు. మర్చిపోవటానికి ఆయన మనిషికాడు. ఆయన కలిగించగా పుట్టిన మనమే ఎన్నో విషయాలను సి.డి.ల ద్వారానో, టేప్రికార్డర్‌లద్వారానో గుర్తుంచుకుంటాం.మరి దేవునికి ఇవేవి అక్కరలేదు. మనం ఉంటున్న ఈ భూమే మన పాపాలకు సాక్ష్యం.ప్రతి విషయానికి దేవుడు ప్రతీకారం చేయక మానడు.

**✶ ప్రతికారం చేయక నేను మౌనంగా నుండను.**

మనకు దేవుడు చెప్పాలనుకుంటే లేఖనాలద్వారనే చెప్తారు. వాటిని గ్రహించిమసలుకుంటే దేవునిలో జీవితం ఈ లోకంలోను పరలోకంలోను బాగుంటుంది. లేదా మన బ్రతుకులకు నెమ్మది ఉండదు.

**✶ దుష్టులకు నెమ్మదియుండదని నా దేవుడు సెలవిచ్చుచున్నాడు.**

వివరణ: వై.ఎల్.రవిరాజు

**బావ** గార్కి జన్మదిన శుభాకాంక్షలు
మా అక్కయ్య మా మేనల్లుడులతో 25-05-08 న
జన్మదినోత్సవం జరుపుకున్న మీరు ప్రభువునందు మరెన్నో
జన్మదినోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ....
- వై.ఎల్. రవిరాజు & ధనరాజు



అల్లుడు **ప్రేమ్‌కుమార్** కు జన్మదిన శుభాశీస్సులు
- వై.కనకరాజు , మంగమ్మ దంపతులు & క్రైస్తవనాడు స్టాఫ్

బగులవాడ యెరూషలేము ప్రార్థనామందిరంలో....

# అనకాపల్లి యు.పి.ఎఫ్


*అనకాపల్లి,12 మే, క్రైస్తవనాడు ప్రతినిధి:* ఫెలోషిప్ అధ్యక్షులు జి. పాల్ నేతృత్వంలో ఘనంగా జరిగిన అనకాపల్లి యు.పి.ఎఫ్ బగులవాడ గ్రామం పాస్టర్ టి.వి.భాస్కరరావు ఆధ్వర్యంలో నడిపించపబడుతున్న యెరుషలేము ప్రార్థనా మందిరంలో ఫెలోషిప్ వారందరు కూడుకొన్నారు. ప్రసంగీకునిగా బ్రదర్ బి.డేవిడ్‌కిరణ్ కుమార్ ఆహ్వానించబడ్డారు. ఈయన అడ్డురోడ్డునందున్న పాస్టర్ బి.జె.వి.ప్రసాద్ కుమారులు. ఇప్పటికే అనేక మంది కాపర్లను దేవునికోసం తయారుచేసిన వారిగా పాస్టర్ బి.జె.వి. ప్రసాద్ పేరెన్నికగన్నారు. ఆయన కుమారునిగా బి.డేవిడ్ కిరణ్ కుమార్ కూడా అటువంటి ఆశయాలనే కన్పరచి తండ్రికి తగ్గ తనయులన్పించారు. ఆనాడు కాపర్లను బలపర్చే అనేక విషయాలను ఆయన తన ప్రసంగంలో వివరించారు. ముందుగా ఆయన తనను గూర్చి చెప్తూ వెలుగు టి.వి.లో గత రెండున్నర సంవత్సరాలనుండి తన ప్రసంగాలు వస్తున్నాయని చెప్పారు. చూడాలని ఆశక్తి ఉన్నవారు www.velugutv.com లో చూడొచ్చని చెప్పారు. 2005లో భారతదేశం తరపున క్రైస్తవునిగా భారతదేశపు జెండా పట్టుకొని యెరుషలేము చుట్టూ తిరిగే అవకాశం నాకు కల్గించిన దేవునికి కృతజ్ఞతలని తెలిపారు. నాకున్న ఆశ ఒక్కటే దైవజనుడెవరు బీదవానిగా ఉండకూడదు. దైవజనుడు చాతకానివాడుకాకూడదు. అన్నిటికంటే గొప్పవాడని హితవు పలికారు. పాటలన్నా సంగీతమన్నా తనకెంతో ఇష్టమని బ్రదర్ బి.డేవిడ్ కిరణ్ కుమార్ చెప్పారు. వాక్యవివరణలోకి వెళ్లూ 1దిన 15:13-16,25-29 వరకు వివరించారు. దేవుడు అప్పగించిన పనులను మనం మరచిపోతున్నామేమో అని గుర్తుచేసారు. మరిచిపోయి జీవిస్తే వెనుకబడిపోతామని హితవుపలికారు. దేవుడు అప్పగించిన పనులయందు ఆసక్తికలిగి నెరవేర్చుటకు ప్రయత్నించాలని చెప్పారు. అపుడే మనం ఘనపర్చబడతామని చెప్పారు. మరచిపోయి మన పనులు నెరవేర్చుకొంటుంటే శ్రమలకు గురికాక తప్పదన్నారు.





ప్రసంగిస్తున్న బ్రదర్ బి.డేవిడ్‌కిరణ్ కుమార్

# పరలోక రాజ్యము - పెండ్లి విందుచేసిన యొకరాజును పోలియున్నది.



బ్రదర్ సామ్యూల్ జాన్

**మత్త 22: 1 నుండి 14 ప్రభువైన క్రీస్తుయేసువారు చెప్పిన ఉపమానము**

*(గతసంచిక తరువాయి....)*

ఈ మనుష్యుడు పిలువబడ్డాడు, విందుశాలలో కూర్చున్నాడు కాని పెండ్లి వస్త్రములేనందున త్రోసివేయబడి శిక్షకు గురి చేయబడ్డాడు. ఎంత విచారము? నీవుకూడా క్రీస్తురాజ్యమునకు పిలువబడ్డావు, ఒకవేళ క్రైస్తవుడయ్యావు కాని క్రీస్తు నీకు ఉచితంగా అనుగ్రహించే రక్షణవస్త్రమును నీవు కలిగియున్నావా? యోష 61:10 లో ఆయన రక్షణవస్త్రములను నాకు ధరింప చేసి యున్నాడు. నీతిఅను పై బట్టను నాకు ధరింపచేసియున్నాడు. ఒకవేళ నీవు నీ స్వంత నీతిక్రియలమీద ఆధారపడుచున్నావా? మా నీతిక్రియలన్నియు మురికి గుడ్డవలె నాయెను యోష 64:6

మనము క్రీస్తునీతిని ఆశించాలి, రక్షణను ధరించుకోవాలి.

స్నేహితుడా! ఏలాగు రక్షణవస్త్రములు అనగా బైబిల్‌నందు బయలుపరచబడిన వస్త్రములు ఎట్లు పొందగలమో తెలుసు కోవలసిందిగా నీకు మనవి చేయుచున్నాను. యేసుప్రభువువారు సెలవిచ్చినట్లుగా మారుమనస్సు పొందాలి. పాపక్షమాపణ అనుభవము పొందాలి. నీ పాపములను కన్నీటితో ఒప్పుకొని అవి విడిచిపెట్టుటకు తీర్మానించుకోవాలి. తరువాత ప్రభువు నీ పాపములను క్షమించాడని, రక్షించాడని నమ్మాలి.

**మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులుగా చేయును.(1 యోహా 1:9)**

తప్పిపోయిన కుమారుని ఉపమానములో, తప్పిపోయిన కుమారుడు తన తండ్రి దగ్గరకు తిరిగివచ్చి, పరలోకమునకును, తండ్రికిని విరోధముగా చేసిన పాపములకు క్షమాపణ కోరినపుడు తండ్రి క్షమించి, చేర్చుకుని తన దాసులను చూసి ప్రశస్తవస్త్రములు త్వరగా తెచ్చి వీనిచేతికి ఉంగరము పెట్టి పాదములకు చెప్పులు తొడిగించుడి (లూక 15:11 నుండి 24). ఆరీతిగా తప్పిపోయిన కుమారునికి మురికి వస్త్రములు తీసివేయబడి ప్రసస్త వస్త్రములు తొడిగింపబడెను. నీకు ఈ అనుభవం కావాలి.

యేసురక్తములో శుద్ధిచేయబడిన తెల్లటి వస్త్రాలు యివ్వబడ్డ పరిశుద్ధుల గుంపు ప్రకటన గ్రంథములో చూడగలము (ప్రక 7:9). అటు తరువాత నేనుచూడగా ఇదిగో ప్రతిజనములో నుండియు ప్రతి వంశములో నుండియు, ప్రజలలో నుండియు, ఆయా భాషలు మాట్లాడువారిలో నుండియు వచ్చి యెవడును లెక్కింపజాలని యొక సమూహము కనబడెను. వారు తెల్లని వస్త్రములు ధరించుకొన్నవారై ఖర్జూరపు మట్టలు చేతపట్టుకొని సింహాసనము ఎదుటను గొర్రెపిల్ల ఎదుటను నిలువబడిరి. వారిగురించి చెప్పబడిన మాట వీరు మహాశ్రమ అనుభవించి వచ్చినవారు. గొర్రెపిల్ల రక్తములో తమ వస్త్రములను ఉతుకుకొని వాటిని తెలుపుచేసికొనిరి (ప్రకటన 7:14) ఇది యేసుక్రీస్తు రక్తముద్వారా కడుగబడిన అనుభవమని తెలిసికొనగలము.

సోదరుడా! సోదరీ నీకు క్రీస్తుయిచ్చే రక్షణవస్త్రము కావాలి తప్పిపోయిన కుమారునికి యివ్వబడిన ప్రసస్తవస్త్రము కావాలి. క్రీస్తు రక్తములో కడుగబడిన తెల్లటివస్త్రము కావాలి. ఆత్మసంబంధ మయిన ఈ వస్త్రాలు కావాలని హృదయ పూర్తిగా కోరుకో. నీవు మారుమనస్సు తెచ్చుకొని ప్రభువైన క్రీస్తును నీ సొంతరక్షకునిగా అంగీకరించు. అప్పుడు పెండ్లివస్త్రములు ధరింపబడిన అనుభవము నీవు పొందగలవు. క్రీస్తుయేస్తు నిన్ను కరుణించుగాక! ఆమెన్.

# ఆరాధనా మూర్తి

**-జాషువా గూటం**

నేడు మానవులు దేవుండ్లవలె పూజించు కొన్ని సంగతులను మనమిప్పుడు పరిశీలించుదాం. పురాతన మైనట్టియు నమ్మతగినట్టియునగు బైబిలు గ్రంధమునను సరించి మన పరిశీలన కొనసాగించుదాం.

ప్రపంచములో ప్రకృతి నారాధించు వారున్నారు. ప్రాత:కాలముననే లేచి తూర్పు దిక్కున నున్న ఆ గంభీర సూర్య గ్రహమును మ్రొక్కినవారు.దాని వెనుకనున్న సృష్టికర్తను జ్ఞప్తికి తెచ్చుకొనకుండగ దాని నారాధింతురు. అయితే మానవుడు ప్రకృతిని ఆరాధించుట యుక్తమైన పనియేనా? ఈ ప్రకృతి అంతయును దేవునిచే సృష్టింపబడెనని బైబిలు చెప్పుచున్నది. ప్రకృతి దేవుని సృష్టియైయున్నది. సూర్యుని, చంద్రుని, భూమిని, నక్షత్రములను మనము చూస్తూ యుంటాము. అయితే వాటన్నిటికిని సృష్టికర్త యనేవాడెవడూ లేకనే అవి అకస్మాత్తుగా వచ్చి పడెనను బుద్ధిహీనత యగును. సర్వసృష్టికిని కర్తయైన వాని నెరిగి ఆయనను పూజించుటకు బదులు, కొందరు సృష్టమునే పూజించుచున్నారు. దైవసృష్టి అంతటిమీదను భూమిపై మానవునికి దేవుడు అధికారము ననుగ్రహించెనని, బైబిలు నుడువుచున్నది. మానవుడెల్లప్పుడు దేవునికి భయపడి, ఆయనను పూజించు నిమిత్తము సృష్టింపబడెను. అందువలన సృష్టికర్తకు బదులు సృష్టిని మనము పూజింపరాదు. "అట్టివారు దేవుని సత్యమును అసత్యమునకు మార్చి సృష్టికర్తకు ప్రతిగా సృష్టమును పూజించి సేవించిరి"యని బైబిలు చెప్పుచున్నది.

మానవుడు దైవసృష్టిని పూజింప రానియెడల అతడు మానవ సృష్టినే పూజింపవచ్చునా? మన స్వహస్త కృతములైనదానిని దేనిని కూడ మనము దేవునివలె యంగీకరించుట మానవ జ్ఞానమునకు భిన్నముగనున్నది. దేవుడు మానవుని సృజించెను గాని మానవుడు దేవుని సృజింపలేదు. నేటి ప్రపంచ ములో అనేకులు బంగారు వెండి రాతి విగ్రహము లను ఆరాధించువారున్నారు. అయితే ఈ విగ్రహములన్నియును మానవ హస్త కృత్యములని మరచిపోకుడి. ఇప్పుడు వాటి విషయమై బైబిలు ఏమి చెప్పుచున్నదో విందము. " అన్యజనుల విగ్రహములు వెండి బంగారువి, అవి మనుష్యుల చేతిపనులు. వాటికి నోరుండియు పలుకవు. కళ్ళుండియు చూడవు. చెవులుండియు వినవు. వాటి నోళ్ళలో ఊపిరి లేశమైనను లేదు. వాటిని చేయువారును, వాటియందు నమ్మికయుంచు వారందరును వాటితో సమానులగుదురు.'' (దా.కీర్త 135:15-18).

అపోస్తలుడైన పౌలు ఒక మారు ఏథెన్సు అను పట్టణమున కేగెను. ఆపట్టణము విగ్రహములతో నిండియుండుట చూచినందున అతని ఆత్మ పరితాపము పట్టలేకపోయెను. నిజదేవుని గూర్చిన సత్యమును అతడు వారికిట్లు బోధించెను. ఏథెన్సు వారలారా, మీరు సమస్త విషయములలో అతి దేవతాభక్తి గలవారైయున్నట్లు నాకు కనబడు చున్నది. నేను సంచరించుచు మీ దేవతా ప్రతిమలను చూచుచుండగా ఒక బలిపీటము నాకు కనబడెను. దాని మీద- తెలియబడని దేవునికి అని వ్రాయబడియున్నది.కాబట్టి మీరు తెలియక దేనియందు భక్తి కలిగియున్నారో దానినే నేను మీకు ప్రచుర పరచుచున్నాను. జగత్తును, అందలి సమస్తమును నిర్మించిన దేవుడు, తానే ఆకాశమునకును, భూమికిని ప్రభువైయున్నందున, హస్తకృతములైన ఆలయములలో నివసింపడు. ఆయన అందరికిని జీవమును, ఊపిరిని సమస్తము ను దయచేయు వాడు గనుక, తనకు ఏదైనను కొదువ యున్నట్టు మనుష్యుల చేతులతో సేవింప బడువాడు కాడు. మరియు యావ ద్భూమి మీద కాపుర ముండుటకు ఆయన యొకనినుండి ప్రతి జాతి మనుష్యులను సృష్టించి, వారు యొకవేళ దేవునిని తడవులాడి కనుగొందు రేమోయని, తన్ను వెదకు నిమిత్తము నిర్ణయకాలమును, వారి నివాసస్థలము యొక్క పొలిమేరను ఏర్పరచెను.

ఆయన మనలో ఎవనికిని దూరముగా నుండువాడు కాడు. మనమాయన యందు బ్రదుకుచున్నాము, చలించుచున్నాము, ఉనికి కలిగియున్నాము. అటువలె మనమాయన సంతానమని మీర కవీశ్వరులలోకొందరు చెప్పుచున్నారు. కాబట్టి మనము దేవుని సంతానమై యుండి మనుష్యుల చమత్కార కల్పనలవలన మల్చబడిన బంగారమునైనను వెండినైనను రాతినైనను దేవత్వము పోలియున్నదని తలంపకూడదు (అపో.కా. 17:22-29). గనుక మిత్రులారా, మానవ హస్తకృతములగు విగ్రహములు దేవుండ్లు కావనియు, వాటిని మనము పూజింపరాదనియు గ్రహించుడి.మనము దైవసృష్టిని కాని, మానవసృష్టిని గాని ఆరాధించ రాని యెడల మన సాటి మానవుని పూజింప వచ్చునా? ఈ ప్రశ్నను కొంతసేపు జాగ్రత్తగా ఆలోచించుడి.

*(వచ్చే సంచికలో...)*

## NAME OF GOD ❸

| Name of God | Meaning | Reference | Significane |
|---|---|---|---|
| Yahweh nissi | The Lord is my Banner | Exodus 17:15 | We should remember God for helping us. |
| Adonai | Lord | Deuteronomy 6:4<br>Psalm 91:1 | God alone is the head over all. |

## DAYS OF CREATION / Genesis 1:1-2:3

| | |
|---|---|
| First Day................ | Light (so there was light and darkness) |
| Second Day........... | Sky and water ( waters separated) |
| Third Day............... | Land and seas ( waters gathered); vegetation |
| Fourth Day............. | Sun, moon, and stars (to govern the day and the light, and to mark seasons, days, and years) |
| Fifth Day................. | Fish and birds (to fill the water and the sky) |
| Sixth day................. | Animals (to fill the earth) |
| Man and woman... | (to care for the earth and to commune with God) |
| Seventh Day........... | God rested and declared all he had made to be very good |



బ్రదర్ షాలేమ్ ఇశ్రాయేలు

*✶ ఇట్టి తెలివి నాకు మించినది అది అగోచరము అది నాకందదు.*

**సంపూర్ణ వివరాలు రాబోవు సంచికల్లో**

క్రైస్తవులు ఇతరుల గ్రంధాలను, వాటియందున్న వాటిని క్రీస్తుకు సారూప్యంగా భావించవచ్చా? భావించి భోదించవచ్చా? భోదించువారుంటే వారు మత కల్లోలాను సృష్టించువారని మిగిలిన వారు తలంచవచ్చా? ఇతరుల గ్రంథాలను గూర్చి విమర్శించుటైనా, వాటిని బైబిలుతో సరిపోల్చుటైనా అన్యాయం కాదా? అలా పోల్చువారు మతసామరస్యానికి, ప్రేమే ఆయుధంగా కలిగిన క్రైస్తవానికి ముప్పు తెచ్చువారుకారా? మెదలగు అనేక ప్రశ్నలకు సంచలనాత్మక సమాధానాలు, ఆధ్యాత్మిక సంచలనాలకు మారుపేరైనా మీ క్రైస్తవనాడులో త్వరలో వస్తాయి ప్రార్థించండి! మీ సందేహాలను కూడా సంధించండి. తగు సమాధానం పొందండి.

**చదవండి! చదివించడి!!**

**ఆధ్యాత్మింకగా "బైబిలు" ద్వారా "క్రీస్తులో" బలపడండి. దైవాశీర్వాదాలు పొందండి.**

**చందాలు పంపే సమయం ఇప్పుడే పంపి క్రైస్తవనాడును బలపర్చండి**

# స్టీరింగ్ ఎవరి చేతుల్లో.... - రంజిత్ ఓఫీర్



అపొ॥అద్దంకి రంజిత్ ఓఫీర్

తునిపట్నంలో కాపర్లసదస్సులో రంజిత్‌ఓఫీర్ ప్రసంగానంతరం వారు జాగ్రత్తపడుటకై కొన్ని సూచనలు హెచ్చరికా పూర్వకంగా చేసారు. యేసు ఉన్న పడవ మునగదు. మన పడవలో యేసు ఉన్నాడో లేడోనని ఎల్లప్పుడు గమనించుకోండని చెప్పారు. మన పడవలో యేసుంటే భయపడాల్సిన అవుసరమే ఉండదన్నారు. ధైర్యము నిరీక్షణ కలిగుండాలని గుర్తుచేసారు. చాలామంది సేవకులు విశ్వాసుల్ని పొగడుతూనే ఉంటారు. అంతకంటే దరిద్రత ఇంకోటి లేదన్నారు. అలా పొగడిన తర్వాత స్టీరింగ్ వాళ్ళ చేతుల్లోకెళ్తుందని తెల్సుకోండన్నారు. అందువల్ల సంఘం పాడవుతుందన్నారు. అలాగున్నవారెవరైనా ఇక్కడుంటే ఇకపైనైనా మారాలి. అది వారికి సంఘానికి మేలు. ఈ విషయం మీరంతా ఎంతవేగిరంగా గుర్తిస్తే అంత మంచిదని హితవు పలికారు. విశ్వాసుల్ని రాజులా గద్దించాలి. తల్లిలా ప్రేమించాలి. అదే యేసయ్య పరిచర్య, బోధ కూడాను.

## లోకోక్తులు

❁ ఎవరైనా అహం (అంతా వారికోసమే ఆలోచించే హృదయం) నించి ప్రయాణిస్తున్నారా లేక ఆత్మ (విశాల హృదయం) నించి ప్రయాణిస్తున్నారాయని ఆలోచించుకోవాలి. అహంనించి ప్రయాణిస్తే వారి స్వార్థంకోసం ఏమైనా చేస్తారు. ఆత్మనించి ప్రయాణిస్తే మాత్రం మానవత్వం కోసం పనిచేస్తారు. తమ కోసం మాత్రమే ఆలోచించరు. - ఏక్‌నాథ్ ఈశ్వరన్.

❁ ప్రేమమీద మనకు ఎటువంటి అధికారము లేదు.
అదొక అగ్ని. అంటించాలనుకుంటే అంటుకోదు.
ఆర్పేయాలనుకుంటే ఆరదు. -గాలిబ్

# చాకిరేవు

- ఎడిటర్

# ప్రార్ధనంటే విలువుందా?-2

✶ మీరు సంపూర్ణులు కావలెననియే ప్రార్థించుచున్నాము.

✶ జనులు నీ ధర్మశాస్త్రము ననుసరింపక పోయినందుకు నా కన్నీరు ఏరులై పారుచున్నది

*(గతసంచిక తరువాయి..)*

అంతగా మేము ప్రార్థిస్తున్నను శ్రమలెందుకు వస్తున్నాయని ఆలోచించుకోవాలి. వీరిలో మరికొందరైతే దేవుని పనులు చేస్తున్నామని చెప్తుంటారు.అంటే ధర్మాలు, సహాయాలు, రోగులకొరకు సహాయం, దేవునికి ఆలయాలు, అన్నదానాలు మొదలగున వన్నమాట.అయినను వారి క్రియలు వారిని అనేక సార్లు కాపాడలేకపోవుటను చూస్తుంటాం. అటువంటివారు ఒకటి ఆలోచించాలి. దేవుని పనులంటే అవేనా? అవే అయితే అటువంటి పనులు క్రైస్తవేతరులెందరో చేస్తున్నారు. వారికిని వీరికిని తేడాఏంటి? వారికి బైబిలు లేదు. యేసుక్రీస్తునెరుగరు. తేడా ఇరువురి మధ్య బైబిలు కనబడుతుంది. తద్వారా క్రైస్తవులు యేసుక్రీస్తుని తెలుసుకుంటుంటారు. తెలుసుకుంటున్న వీరు క్రీస్తు పనులు సంపూర్తి చేయాలికదా. చెయ్యాలంటే క్రీస్తు ఏమి చెయ్యమన్నారని గ్రహిస్తే... సర్వలోకానికి వెళ్ళి సువార్త చెయ్యమన్నారు. అందువల్ల మన బ్రతుకుకాలంలో క్రీస్తుసువార్త మనకందుబాటులో ఉన్నలోక భాగంలో ప్రకటించాలి. అందులో భాగమే అనాధలను, విధవరాండ్రను ఆదరించుట. దేశాధికారులను నాయకులను గౌరవించుట. దేశసార్వభౌమత్వాన్ని కాపాడుట. దేశాభివృద్ధిలో పాలుపంచుకొనుట. తద్వారా క్రైస్తవులకున్న ప్రేమను లోకానికి కనబర్చాలి. అట్టి ప్రేమ మనకు కేవలం యేసుక్రీస్తును నమ్మి అనుసరించుటవల్ల మాత్రమే లభించిందని లోకానికి సాక్ష్యంగా కనబర్చాలి. మనం లోకంలో తోటివారికి క్రీస్తుకు సాక్షులంగా కనబడాలి. మనకుంటుంబాలతో సహాదేవుని మహిమ పరచాలి. అటువంటి ప్రేమ మనం కుటుంబాలతో సహా కలిగివుంటే మనమేమి అడిగినను మనయందు మహిమ పొందుటకు ఆయన నెరవేర్చును. మన తప్పులను అనుక్షణం క్షమిస్తూ సరిచేస్తూ మనల్ని లోకానికి ఘనంగా చూపే దేవున్ని కలిగిఉన్నాం.

మనమలా జీవిస్తూ ప్రార్థిద్దాం! ప్రార్ధనకు జవాబు వెంటనే పొందుదాం!! మా కొరకు ప్రార్థించండి! అని ఎదుటివారిని అగిడినవారు వారికి కొరకు ప్రార్థిస్తున్నారా? అనేది సందేహాస్పదమే! ప్రార్థించమన్నప్పుడు కొన్ని అక్కరలు చెబుతారు. వాటికోసం ఎదుటివారు ప్రార్థిస్తే వీరి అక్కరలు తీరుతాయని నమ్మకం. వీరి అక్కరలు తీరితే వీరు అన్ని విధాలా అభివృద్ధిపొందితే ఎదుటివారు వీరికి కనబడ్తారా అనేదీ ప్రశ్నే. ఒకరి బాగుకోసం ఒకరు "మన స్ఫూర్తిగా" ప్రార్థించగలుగుతున్నారా? ఎవరికి వారే ఆలోచించుకోవాలి. అలా ప్రార్థించువారే క్రీస్తు మనసెరిగినవారు. అపుడే మన బ్రతుకుల్లో దైవశక్తితో అద్భుతాలు చూస్తాం. అనేకులకు కనబర్చుతాం. అందరము సమృద్ధిగా ఉంటూ ఏకాత్మ కలిగినవారమవుతాం. <u>ప్రార్ధనవల్ల మనకు ఏమి లభించినా అది ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించుటకు ఉపయోగించాలి.</u> అపుడే మనం మనకుటుంబాలు బహు ఆశీర్వాదానికి లోనై "మహిమ" పరచబడతాయి. అట్టి ఆశీర్వాదం పొందుటకైనా <u>మన కున్నదాంట్లోనే "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించుటకు" సహకరిద్దాం. దేవుని లేఖనాన్ని నెరవేరుద్దాం.</u>

**✶ తుదకు సహోదరులారా, మీలో జరుగుచున్న ప్రకారము ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును మేము మూర్ఖులైన దుష్టమనుష్యుల చేతిలో నుండి తప్పింపబడు నిమిత్తమును మాకొరకు ప్రార్థించుడి.**

**✶ సహోదరులారా, మాకొరకు ప్రార్ధన చేయుడి.**

# క్రీస్తు విరోధులు వీరుకారా?

❑ ఒకనాడు అనామకులు ❑ నేడు కోటీశ్వర్లు ❑ సేవకు సహకరించరు ❑ చెప్పేది ఒకటి చేసేది ఇంకొకటి ❑ ఉద్యోగ, వ్యాపారాల వల్ల వచ్చింది కాదీసొమ్ము ❑ ఆయాచింతంగా విదేశీయుల్చిన 'దానం' ❑ వారిచ్చింది క్రీస్తు పరిచర్యకొరకు ❑ వీరికివీరి పిల్లల పిల్లలవరకు తరగని ఆస్తులుగా అవిమారినవైనం ❑ చలువరాతి మేడలు, ఏ.సి.రూములు, విలాసవంతమైన కార్లు వీరిసొంతం ❑ ఎండాలకాలంలో (ఎండవేడిమికి తాళలేక?) విదేశీపర్యటనలు ❑ ఎవరికైనా సహకరిస్తే ఆయాచితంగా ప్రభువు తన పని చేస్తారని నమ్మి ఇచ్చి ధనం తరిగిపోతుందని వీరిభయం.

**ఆంధ్రా అంతటా విశ్వాసులేమి, చిరు కాపర్లేమి అనుకునే పై మాటలకు**

**సంపూర్ణ వివరణలు రాబోవు సంచికల్లో.....**



- ❑ టాలీవుడ్‌లో నూతన సమీకరణలు
- ❑ సిద్ధమైన పార్టీ కార్యాలయం?
- ❑ ముమ్మరంగా నాగబాబు పర్యటనలు
- ❑ మేధావులతో చర్చలు
- ❑ ప్రచారాలతో హోరెత్తిస్తున్న మెగా అభిమానులు
- ❑ నాయకుల్లో ఊపందుకుంటున్న(?) వలసలు
- ❑ ఆంధ్రాఅంతటా ఏ ఇద్దరు కలిసినా వీటిపైనే చర్చలు

**ఇక మెగాస్టార్ ప్రకటనే తరువాయి....**

# తెలుసుకుందాం!

✶ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును

## సైన్స్

| | |
|---|---|
| ❖ మెర్క్యురీ (బుధ గ్రహం) వ్యాసం | 3,100 మై॥ |
| ❖ వీనస్ (శుక్ర గ్రహం) వ్యాసం | 7,519 మై॥ |
| ❖ మార్క్ (అంగారక గ్రహం) వ్యాసం | 4,218 మై॥ |
| ❖ జూపిటర్ (గురు గ్రహం) వ్యాసం (భూమికన్నా 11 రెట్లు పెద్దది) | 88,732 మై॥ |
| ❖ సాటర్న్ (శని గ్రహం) | 74,316 మై॥ |
| ❖ యురేనస్ (యమ గ్రహం) | 32,200 మై॥ |
| ❖ నెప్ట్యూన్ (వరుణ గ్రహం ) | 27,700 మై॥ |
| ❖ ప్యూటో (ఇంద్ర గ్రహం ) | 1,452 మై॥ |

(2006 ఆగష్టు 24 నుండి ప్లూటోకు గ్రహహోదా నిరాకరించారు)

## ప్రపంచం

- ❖ పసిఫిక్ మహాసముద్రము 1,81,300,000 చ.కి.మీ. వైశాల్యం 4,282 మీ. సరాసరి లోతు కలిగి ఉంటుంది.
- ❖ అట్లాంటిక్ మహాసముద్రము 81,663,000 చ.కి.మీ. వైశాల్యం 3,926 మీ. సరాసరి లోతు కలిగి ఉంటుంది.
- ❖ హిందు మహాసముద్రము 73,444,000 చ.కి.మీ. వైశాల్యం 3,963 మీ. సరాసరి లోతు కలిగి ఉంటుంది.
- ❖ ఆర్కిటిక్ మహాసముద్రము 14,350,000 చ.కి.మీ. వైశాల్యం 1,206 మీ. సరాసరి లోతు కలిగి ఉంటుంది.
- ❖ ప్రపంచంలో అతి పెద్ద ఎడారి "సహారా ఎడారి"
- ❖ ప్రపంచంలో అతి పొడవైన నది "నైలునది"

## చరిత్ర

- ❖ క్రీస్తు పూర్వం 325 : గోరఖ్‌పూర్‌లో మొదటి సోరా రాతి శాసనం లభ్యం అయింది. మరియు భారత్ నుండి అలెగ్జాండర్ నిష్క్రమణం చేసాడు.
- ❖ క్రీస్తుపూర్వం 325–184 : మౌర్యుల పాలన, కౌటిల్యునిచే అర్ధశాస్త్ర రచన.
- ❖ క్రీస్తుపూర్వం 323 : మెగస్తనీస్ రాక.
- ❖ క్రీస్తుపూర్వం 313 : చంద్రగుప్త మౌర్యుని పట్టాభిషేకం.
- ❖ క్రీస్తుపూర్వం 305 : చంద్రగుప్త మౌర్యుని చేతిలో సెల్యూకస్ ఓటమి.

## జి.కె.

- ❖ అత్యంత ఎత్తైన టి.వి.టవర్ రాజస్థాన్‌లోని జైసల్మీర్ జిల్లాలోని రామ్‌ఘర్ గ్రామంలో ఉంది. దాని ఎత్తు 300 మీటర్లు.
- ❖ అత్యంత పొడవయిన నది గంగానది – 2640 కి.మీ.
- ❖ ఎత్తయిన శిఖరం కాంచనగంగ. దీని ఎత్తు 8597 మీటర్లు.
- ❖ ఎత్తయిన జలపాతం – కర్ణాటక రాష్ట్రంలోని గెర్సొప్పా జలపాతం. దీని ఎత్తు 960 అడుగులు.
- ❖ అత్యంత పొడవయిన కాంటిలివర్ స్పాన్ బ్రిడ్జి – కలకత్తాలోని హౌరా బ్రిడ్జి (రవీంద్రసేతు).
- ❖ అత్యంత విశాలమయిన డెల్టా – పశ్చిమ బెంగాల్‌లో సుందర వనముల డెల్టా (75,000 చ.కి.మీ.).

# పాస్టర్ ముసుగులో మోసగాడు



**ఇతడెక్కడ కనబడినా దగ్గర్లోనున్న పోలీసు వారికి అప్పగించండి. క్రైస్తవనాడుకు తెలియపర్చండి. ఇతగాడి విషయమై విశాఖలో పోలీసు దృష్టికి తీసుకెళ్ళడమైనది.**

(పూర్తి వివరాలు 1-15 క్రైస్తవనాడు సంచికలో ఇవ్వబడ్డాయి)

**FREE BIBLE BOOKS**

**WRITE / SMS TODAY**

S. VIJAYA PRAKASH
58-11-18, Sanjeevayya Nagar
Rajahmundry-533105.

Phone: 0883-2463541
Cell : 9346952065

# ZION MINISTERIAL INSTITUTE

**VISION AND PURPOSE**

The vision and purpose of ZMI is to impart to its students the Life-transforming truths of the Word of God, for when we know the truth, the truth will make us free (John 8:32)

*ACADEMIC PROGRESS*

**Zion Ministerial Institute offers Three Theological Programs**

- Certificate of theology
- Diploma of Theology
- Bachelor of theology

ZION MINISTERIAL INSTITUTE

ZMI is accredited with the American Accrediting Association of theological Institutions, and works with cooperation with several Organizations, Schools, and Churches around the World.We currently have affiliated Schools almost in every continent of the World. We are constantly expanding as the Lord continues to enlarge the borders of zion. Now another addition in visakhapatnam, Andhara Pradesh, S.India in Association with christ's church

REGISTERING WITH ZMI TODAY WILL GET YOU......

On your way to receiving a first class, Christian education!

Involved in a state-of-the-art Education Program that will satisfy your Hunger and thirst for God's Word and allow you to study and prepare for excellency in Effectual Christian Service!

Enrolled in a progra m that will impart the truths of the Holy Scriptures to you through the courses that are anointed, Bible based, and Life Changing!

***Register Today!***

To obtain Prospectus and Application or for more information, please contact:

ZION MINISTERIAL INSTITUTE
NEW COVENANT KEEPERS
**Christ's church**
**50-50-36 T.P.T Colony**
**VISAKHAPATNAM-530013**
**A.P., INDIA**
**Phone: 0891-553219**

RISE TO THE NEW HEIGHTS THROUGH..

ZION

ZION MINISTERIAL INSTITUTE
*VISAKHAPATNAM, INDIA*

"And Ye Shall Know The Truth, And The Truth Shall Make You Free"

# ప్రార్ధనా యోధులు సంప్రదించండి

# WANTED PRAYER

**CO-ORDINATORS ANDPRAYER WARRIORS**
**(Bro's & Sisters)**

**For OUR PRAYER TOWER**

**CONTACT**
**SNEHA MEMORIAL MINISTRIES**
**HIG-57, VIKAS NAGAR, B.C.ROAD, GAJUWAKA VISAKHAPATNAM.**
**PH: 0891-2516091**


**బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్ ఆధ్వర్యంలో సిస్టర్ మేరీ మార్గరెట్ తెలుగులో అనువదించిన జెకర్యాన్ టానీ ఫోమమ్ అనుభవంలో జనించిన రచన**

# విజయవంతమైన ప్రార్థనకు మార్గము

*(ముందు భాగం ఏప్రిల్ 1-15లో కలదు)*

మూడవదిగా ప్రభువైన యేసుకు ప్రార్ధన అనేది యుద్ధరంగము. ఆయనకు తండ్రి చిత్తము తెలుసును. దేవుని చిత్తాన్ని సాతానుడు ఆటంకపరుస్తాడని కూడా తెలుసును. ఆయన సాతాను ఉద్దేశ్యం కాక దేవుని చిత్తమును బలపరచెను. ఆయన ప్రార్ధనలో అపవాదిపై బలమైన పోరాటము చేయుటలో నిమగ్నమై యుండెను. ఆయన తన తండ్రి చిత్తమును నెరవేర్చుటకు చెమట రక్త బిందువులుగా మారు పర్యంతము ప్రార్ధనలో గడిపెను. ఆయన తన తండ్రి చిత్తముపైన దాడి జరిగించు నపుడల్లా సాతాను చర్యలు అణగ ద్రొక్కబడేందుకు జీవిత కాలమంతా ఏకాంతముగా బలమైన ప్రార్ధన జరిగించాడు.

నాల్గవదిగా ప్రభువైన యేసు బలమైన శక్తి గల విజ్ఞాపన చేసెను. ఆయన విజ్ఞాపన చేసెను. ఆయన శిష్యులను అపోస్తలులుగా పిలిచి నియమించిన క్షణం నుండి ఒకొక్కరి కొరకు, అందరి కొరకు విజ్ఞాపన చేసెను. ఆయన పేతురు కొరకు విజ్ఞాపన చేసిన విధానాన్ని పేతురుకు వివరిస్తున్నాడు. -"సీమోను,సీమోను ఇదిగో సాతాను మిమ్మును పడగొట్టి గోధుమల వలె జల్లించుటకు మిమ్మును కోరుకొనెను గాని నీ నమ్మిక తప్పిపోకుండునట్లు నేను నీ కొరకు వేడుకొంటిని. నీ మనస్సు తిరిగిన తరువాత నీ సహోదరులను స్థిరపరుచుమని చెప్పెను.''-(లూకా 22:31,32) పేతురు యధార్ధంగా పరీక్షించబడి ఓడిపోయినప్పటికి అతడు పశ్చాత్తాపపడి మారుమనస్సు పొంది దేవునిలో కొనసాగెను. పేతురు కొరకు ప్రభువైన యేసు విజ్ఞాపన చేయకపోయి నట్లయితే అతడు సాతాను చేతిలో చిత్తుగా ఓడిపోయేవాడు. పేతురు సంఘానికి ఎంతో ఉపయోగపడ్డాడన్నది పేతురు మీద ఆధారడిలేదు గానీ అతడిని పిలిచిన ప్రభువు, అతని మిక్కిలి బలహీనమైనక్షణములందు అతని కొరకు విజ్ఞాపన పూర్వకంగా దేవునిని వేడుకొనిన ప్రార్ధనపై ఆధారపడియున్నది.

ఐదవది ప్రభువైన యేసుకు ప్రార్ధన ఒక పెనుగులాడే ప్రక్రియ. ఆయన దేవుని ప్రేమను, అడిగినవాటిని ఇచ్చే లక్షణాన్ని అనుమానించే వ్యక్తి కాదు. ప్రార్థించే వ్యక్తి ఒక విన్నపాన్ని పట్టుకొని, విడువక ప్రార్థించటంలో ఒక అద్భుతమైన శక్తి ఉన్నదని ఆయన గమనించెను. గెత్సెమనేలో ఆయన ప్రార్ధనలో పెనుగులాడెను. గెత్సెమనెలో ఈ గ్రహింపును ఆయన బలముగా వాడుకొనెను. కనుకనే ఒకటి రెండు మార్లు కాక ముమ్మారు (ఈ గిన్నె) నాయొద్ద నుండి తీసి వేయుమని ప్రార్థించెను. ఆయన దేవుని చిత్తాను సారమే ప్రార్ధనచేసెను. ఆ చిత్తమును తన అలవాటుగా అభ్యసించెను. అభ్యాసమునే యేసు యొక్క ప్రార్ధనా

**క్రైస్తవనాడు పాఠకులకు ప్రత్యేకం**

ప్రక్రియగా గమనించుదము.

ఆరవది, ప్రభువైన యేసు మెళుకువతో ప్రార్థించేవాడు. ఆయన మెళకువగా ఉండి ప్రార్థించమని తన శిష్యులకు భోదించెను. వెళకువగాఉండి ప్రార్థించే ఆ లోతైన అనుభవమును అనుభవించి తన శిష్యులకు చెప్పెను. -"మీరు శోదనలో ప్రవేశించకుండునట్లు మెళకువగా నుండి ప్రార్థన చేయుడి ఆత్మ సిద్ధమే గాని శరీరము బలహీన మని"- చెప్పెను. (పేతురుతో) (మత్తయి 26:41) నిద్రించుచున్న శిష్యులతో ప్రభువైన యేసువారి యొద్దకు వచ్చి వారు నిద్రించుచుండుట చూచి- "ఒక్క గడియయైనను వాతో కూడా మేల్కొని యుండలేరా''? (మత్తయి 26:40) విచారం ఏమిటంటే ఆయన మెళకువతో తండ్రికి విజ్ఞాపన చేయుచున్నాడు కానీ ఆయనకు సన్నిహితముగా ఉన్న శిష్యులు మాత్రము గాఢ నిద్ర మత్తులో



బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్

ఉన్నారు. ఏడవది ప్రభువైన యేసు ప్రార్ధన తన తండ్రి వద్ద అడిగి మరియు పొందు కొనుట ఎట్లో అను పద్ధతిని ఆయన క్షుణ్ణంగా ఎరిగిన వాడు. ఆయన చనిపోయిన లాజరును లేపుమని తండ్రిని అడుగగానే తన తండ్రి నిశ్చయముగా ఆయనకు సమాధాన మిచ్చెను. (యోహాను 11:41-44)

*(వచ్చే సంచికలో...)*

## ✶ నా (దేవుని) మాట 'అగ్ని' వంటిది కాదా

**వాక్యాన్ని శీఘ్రముగా వ్యాపింపజేయువారందరూ ఆశీర్వదింపబడుదురు. అగ్నివంటి వాక్యమే మనసుల్లోనున్న కల్మషాన్ని కాల్చివేసి శుద్ధిచేయును. దేవుడు (వాక్యము) అంతరంగములను సరిచేయును. అపుడు శరీరకార్యాలు వాటంతట అవే నిర్వీర్యమవును. అప్పుడే మన జీవితం క్రీస్తులో పుటము వేయబడినదై లోకానికి తేటగా అగుడును. మన బ్రతుకుల్లో, కుటుంబాల్లో ఏవి ఎంతున్ననూ "వాక్యం లేకపోతే" అవన్నియు ఎందుకును కొరగావు. భౌతికంగా మనకున్నవన్నీ దేవుని దృష్టిలో సున్నా. ప్రియులారా! మీకు, మీ పిల్లలకు వాక్యావగాహన ఎంతుందో మీకై మీరు పరీక్షించుకోవాలి. ఎందుకంటే మనలో 'కార్యసిద్ధి' కలగాలంటే వాక్యము ఎరుగుట తప్పనిసరి. జాగ్రత్తసుమా!**

**-ఎడిటర్**

# ప్రార్ధనలతో, చందాలతో క్రైస్తవనాడును బలపర్చండి

**లోకోక్తులు**

- ఆరోగ్యకరమైన శరీరంలో ఆరోగ్యకరమైన మేధస్సు ఉంటుంది. -ప్లేటో
- స్వేచ్ఛ అనే సమస్యకు పరిష్కారం సమానత్వమే -పోలార్డ్

## డియర్ ఎడిటర్...

✶ దేవా వచ్చుతరమునకు నీ బాహుబలమును గూర్చియు, పుట్టబోవు వారందరికి నీ శౌర్యమును గూర్చియు నేను తెలియజెప్పునట్లు తలనెరసి వృద్ధుడనైయుండువరకు నన్ను విడువకుము

పాస్టర్ వి. ప్రభుకుమార్, మహబూబ్‌నగర్ జిల్లా

ప్రభువునందు ప్రియులు, క్రైస్తవనాడు ఎడిటర్ వై.కనకరాజు గార్కి యేసుక్రీస్తు నామమున శుభములు. మీరు ప్రేమతో పంపుచున్న క్రైస్తవనాడు పేపర్లు అందుచున్నవి. అందున్న ఆధ్యాత్మిక విషయాలు మేలుకరంగా ఉన్నవి. మేము ఆత్మకూరు జోన్‌గా చేసుకొని సుమారు 15మండలాల పాస్టర్లఫెలోషిప్ ఏర్పాటు చేసుకున్నాము. మా ఫెలోషిప్ ద్వారా జరిగే కార్యక్రమాలు మీకు పంపుతాము. ప్రచురించగలరు. మీ క్రైస్తవనాడు పేపర్లు మీ ఫెలోషిప్‌కు పంపితే అందరకు చేస్తాము. సంవత్సర చందాలు కట్టించుకొని వీకు పంపగలను.

**జవాబు : పాస్టర్ ప్రభుకుమార్‌గార్కి మీరు మీ ఫెలోషిప్ వారు మాపై చూపుతున్నప్రేమకు వందనాలు. మీరు పంపిన వివరాలు చదివాను, పత్రికలు పంపాను. మీకు అందినది లేనిదీ తెలియదు. మీకు అందినవెంటనే తెలియజేస్తే సంతోషిస్తాము. మీకెన్ని పత్రికలు అవసరమో మాకు తెలియదు. కాబట్టిఎన్ని అవసరమో కనీసం ఫోన్లోనైనా తెలపండి పంపుతాను. మీ ఫెలోషిప్ ప్రభువునందు మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాను. పత్రికలో మీ ప్రాంతాల సమస్యలు కూడా ప్రకటించుకోవచ్చు. ఫోటోలతో సహా మాకు పంపండి. పంపి ప్రచురించుకొను బాధ్యత మీదే. క్రైస్తవనాడు పేపరు మనది మనందరిది అని తెలుసుకోండి ప్రార్థించండి. స్త్రీలు, పురుషులు ఎవరైనా వాక్యాన్నిగూర్చి సందేశాలు వ్రాస్తే ప్రచురించగలం. చదివి అనేకులు ప్రభువులో బలపడాలని ఆకాంక్షిస్తున్నాం.**

పాస్టర్ టి.మనోహరం, తాళ్ళపూడి,వేగేశ్వరం, వెస్ట్‌గోదావరి

ప్రభువునందు ప్రియులు వై.కనకరాజుగార్కి క్రీస్తునామములో శుభాభివందనములు. నేను క్రైస్తవనాడు పేపరు కొరకు హైద్రాబాద్‌లోనున్న ఒక సహోదరునికి పైసలిచ్చాను. మీకు తెలియజేసానని ఆయన చెప్పారు, పంపగలరు. క్రైస్తవనాడులో చాలా ఆత్మీయ విషయాలున్నాయి.క్రైస్తవనాడు మమల్నెంతో బలపర్చింది. మీ వర్తమానములు ఎంతో ఆశీర్వాదంగా ఉన్నవి.

**జవాబు : పాస్టర్ టి. మనోహరం గార్కి, మీరు క్రైస్తవనాడు పేపరుపై చూపిన అభిమానానికి వందనములు. మేము చందాలు వసూలు చేయుటకు ఇప్పటివరకు ఎవరినీ జంటనగరాలలో నియమించలేదు. మాకెవరు చందాపంపినా పత్రికతో పాటు వారికి రశీదు పంపుతున్నాం. కాబట్టి 'ఎవరైనా' క్రైస్తవనాడుకు చందాలు పంపాలనుకుంటే మా అడ్రసుకు ఎం.ఓ., డి.డి. చెక్‌లను పంపచ్చు. ఎవరైనా మీ దగ్గరకు చందానిమిత్తమై వస్తే ఐడెంటిటీ కార్డుచూపమనండి . అయినా మీరు క్రైస్తవనాడులో ఇవ్వబడిన నెంబర్లలో ఏదైనా ఒక దానికి ఫోన్ చేసి నిర్ధారించుకోండి. అలా చేయుట మనసంతోషాన్ని పరిపూర్ణం చేస్తుందని గుర్తెరగండి. ఎవరు ఎటువంటి మోసాలకు గురి కాకూడదనే మా అభిప్రాయం. మీకు పేపర్లు పంపాము. అవి అందాయో లేదో కూడా మా కిప్పటికి తెలియదు. ఈ పేపరు అందిన తర్వాతైనా ఫోన్ చేస్తారని లేక ఉత్తరం వ్రాస్తారని ఆశిస్తున్నాం. చందాల విషయమై నేనిచ్చిన వివరణ పాఠకులందరూ తెలుసుకోవాలనే ఉద్ధేశ్యంతోనే ఇక్కడ వ్రాసాను.**

# మీ ప్రశ్న - ఎడిటర్ జవాబు

ప్రభువునందు ప్రియులకు ! అనేక ప్రాంతీయులు వారి సందేహాలు, విభిన్న ఆలోచనలవల్ల ఉత్పన్నమయ్యే అనేక సంశయాలను నాతో అనేక విధాలుగా పంచుకుంటూ జవాబు రాబట్టాలని ఆశిస్తున్నారు. వాటినే ప్రశ్నలుగా ఇస్తూ వాటికి నా జవాబులు వరుసగా మరనేకులు ఎరుగుతూ ప్రభువునందు బలపడాలని ఆశిస్తున్నాను. అందుకు నిదర్శనమే ఈ శీర్షిక. మీమీ ప్రశ్నలు కూడా సంధించండి! తగు విధంగా జవాబు పొందండి!!

✶ సరిగా ప్రత్యుత్తరమిచ్చినవానికి దాని వలన సంతోషము పుట్టును సమయోచితమైన మాట ఎంత మనోహరము.

**ప్రశ్న:** ప్రభువులో బలపడి పరిచర్య ఘనంగా చెయ్యాలంటే ఏంచెయ్యాలి.

**జవాబు :** బైబిలు చదవాలి. చదివితే సరిపోదు గ్రహించాలి. గ్రహించే విషయంలో వెనుకబడితే మీకున్న సందేహాలు ఎవర్నైనా అడిగి తెలుసుకోవాలి. అందుకు సిగ్గుపడక్కరలేదు. వారిచ్చిన వివరణల్లో బైబిలుకు అనుకూలంగా ఉన్న వివరణను పరిగణనలోకి తీసుకోవాలి. అట్టి శ్రద్ధ లేఖనాలయందుకనబర్చు వారెవరైనా పరిచర్య ఘనంగా జరిగించగలరు. వారికి దేవుడే సహాయకులు.

**ప్రశ్న:** ధనం లేకుండా పరిచర్యలెలా చేస్తాం. చాలా ఇబ్బందులు పడతాం కదా.

**జవాబు :** ధనమున్నంత మాత్రాన పరిచర్య ఘనంగా చేయగలం అనుకొనుట పొరబాటు. క్రీస్తు పేరు చెప్పి విదేశాలనుండి, స్వదేశస్థులనుండి ధనం గుంజుకుంటున్నవారు ఆంధ్రాలో అనేక మంది ఉన్నారని మీ బోటివారే చెప్తుంటారు. మరి వారు సేవ చేస్తున్నారా? 'సేవ్' చేసుకొంటున్నారా? మీ విజ్ఞతకే విడిచిపెడుతున్నాను. తగినంత ధనం లేకున్నా దేవుని పని చేయాలని సంకల్పం కలిగి అంతటితో సరిపోట్టుకోక అందుకు మనం ఒక అడుగు ముందుకేస్తే మిగితా అడుగులు మనచే దేవుడే వేయిస్తారు. ఎల్లప్పుడు తగు సహాయం దయచేస్తూనే ఉంటారు. అందుకు నేనే సాక్షి దేవునికి స్తోత్రం.

**ప్రశ్న:** ఈ మధ్య కాలంలో కొందరు చర్చిలు కట్టించి ఇస్తున్నారట కదా. అందువల్ల కొందరు సోమరులవుతున్నారని తెలుస్తోంది. ఇది బైబిలుకు అను కూలమా? ప్రతికూలమా?

**జవాబు :** చర్చి అంటే సంఘం. సంఘమంటే మీరు నేను మనందరం. రాతికట్టడాలుకాదు. వాటిని చర్చి అని భావించువారెవరైనా లేఖనావగాహన లేని వారే సుమా! దేవుడు కుటుంబాలను కట్టమంటారు. బిల్డింగులను కాదు. నేడు గొప్పదనిపించుకున్న బిల్డింగు ఏదైనా ఒకనాటికి శిథిలమవాల్సిందే. అదే కుటుంబాలను ఆదుకొంటే కుటుంబస్థులు అన్నివిధాలా బాగుపడి విస్తరిస్తారు. అనేక కుటుంబాలుగా అవుతారు. బిల్డింగులలా అనేక బిల్డింగులవలేవు. దేవుని ప్రణాళిక మనం విస్తరించాలని. బిల్డింగులు విస్తరించుట దేవుని ప్రణాళికకాదు. అయితే మనం కూడుకొనుటకు "అవుసరమైనంత" వరకు మాత్రమే ఎవరైనా దాతలు కట్టించవచ్చు. మనకు అవకాశంలేనప్పుడు అవుసరానికి మించి ఎవరైనా కట్టిస్తే వారూ పాడైపోయి, కట్టించుకున్న వారూ పాడవుటకు అవకాశమెక్కువ. అక్కరకు మించి చేయుట దైవలేఖన వ్యతిరేకం. ఇది గమనించుట అవశ్యం. అలా ఎవరైనా కట్టించిన కట్టడాన్ని దేవుని ఆలయంగా ప్రకటించరాదు. మనమే ఆయన ఇల్లు. సర్వోన్నతుడైన దేవుడు హస్తకృతాలయములలో (చేతితో కట్టేవాటిలో) నివాసము చేయడని లోకానికి ఘనంగా ప్రకటించే బైబిలును కలిగియున్నాం. మానవ హస్తములతో కట్టిన వాటిని మనలో కొందరు దేవాలయాలుగా వర్ణించుట, పోల్చుట లేఖన ద్రోహం జాగ్రత్తసుమా! బిల్డింగుల, భూముల సంపాదనలోపడి దైవవ్యతిరేక కార్యాలు బహు ప్రీతిగా జరిగించు వారు ఈ మధ్యకాలంలో ఎక్కువైపోతున్నారని తెలుస్తోంది. తగిన సమయమందు బైబిలు లేఖనాల ద్వారా వీటివిషయమై వివరించునట్లు మా కొరకు ప్రార్థించుడి.

**ప్రశ్న:** కొన్ని ప్రాంతాల్లో మీరన్నట్లు చర్చిలపేరున బిల్డింగులు ఘనంగా కనబడుతుంటాయి. వాటిలో విశ్వాసులు తగినంత ఉండరు.కారణమే మంటారు.

**జవాబు :** దేవుని పేరున ఆస్తులు కూర్చుకొనువారు, లోకంలో అతిగొప్పలకు పోయినవారు కలిసి చేస్తున్నక్రియలకు సాదృశ్యమే మీరన్న బిల్డింగులు. వాటిలో దేవుని బిడ్డలుండరు. ఎందుకంటే వీరికి చర్చి పేరున ఆస్తికావాలి. కట్టించిన వారికేమో తమ పేరు మారుమ్రోగాలి, ఇదీతంతు. దేవుని మహిమపర్చనివారెవరైనా ఒకనాటికి వెనుకబడాల్సిందే. ఈ మధ్యకాలంలో ఎందరి విషయంలోనో ఈ సంగతి మనకు సుస్పష్టంగా కన్పడుతోంది. ఎవరిని వారు మహిమ పర్చుకొంటున్నవారు దిగజార్తారు. దేవుని మాత్రమే మహిమపర్చువారు ఘనపర్చబడతారు. లోకానికి తమను తాము నిర్భయంగా ప్రకటించుకుంటారు. అందుకై యధార్థంగా జీవించుటకు ఇష్టపడతారు.

**ప్రశ్న:** క్రొత్తపుస్తకం "ఆశీర్వాదం" వస్తుందని ప్రకటించారు. ఇవన్నీ చేయుటకు, వ్రాయుటకు మీకు సమయమెలా సరిపోతుంది.

**జవాబు :** కాలాలు సమయాలు తండ్రియైన దేవుడు తన స్వాధీనమందుంచు కొని యున్నారని లేఖనం చెబుతుంది. ఇది సత్యం. అందువల్ల నన్నునేను దేవునికి అప్పగించుకుంటాను. నడిపింపు ఆయనదే, నన్నెవరైనా ఈ విషయమై అడిగితే "దైవాధీనం" అని వినమ్రంగా చెబుతాను. మనల్ని మనం ఆయనకు అప్పగించుకుంటే తగిన సమాయాల్లో తగిన కార్యాలు చేయునట్లు ఆయనే మనల్ని నడుపును. మనపైలేచిన వారిని ఆయనే మొత్తెదననే లేఖనం మనకు భరోసా ఇస్తుంది. మన బ్రతుకుకు ఇంతకుమించి ఇంకేం కావాలి? చెప్పండి! మీరు కూడా అనవుసర ప్రణాళికలతో సమయాన్ని వృధాచేయకండి. దేవునికి మిమ్మల్ని మీరే అప్పగించుకోండి. కార్యాలు ఆయనే మనచే చేయిస్తారు, చేస్తారు. నా జీవితంలో ఇంతవరకూ అన్నీ ఆలాగుననే జరిగాయి, జరుగుతున్నాయి, జరుగుతుంటాయి. అది నా నమ్మకం, ఇది నిజం. దేవునికి స్తోత్రము.

## మినిస్ట్రీలు

చేయవలసినదేమిటి?

చేస్తున్నదేమిటి?

ఎ డి ట ర్

## పరలోకపు పేరడీ కథలు

ఇందులోని పాత్రలు, సన్నివేశాలు కేవలం కల్పితాలు. ఎవరిని ఉద్దేశించినవి కావు. వ్రాయబడుచున్న కథనాలను బట్టి బైబిలును మరింత అవగాహన చేసుకోవాలన్నదే మాఉద్దేశ్యమైయున్నది.

✶ నేను కోరునది సమాధానమే అయినను మాట నా నోట వచ్చినతోడనే వారు యుద్ధమునకు సిద్ధమగుదురు.

# దేవుని భూములు బేరం? దెయ్యాల క్రియలు ఘోరం!!!

........ఆ ఆత్మకు తండ్రియైన దేవుడు చెబుతున్నవే పరలోకపు పేరడీ కథలు. దైవసేవాముసుగులో ఉన్న? తోడేళ్ళను గూర్చి, మరనేక దైవవిరోధ సంబంధిత విషయాలు బైబిలును సరిపోల్చుతూ వ్రాయబడుతున్న పరలోకపు పేరడి కథలు మిమ్మును అలరిస్తూ దేవునిలో ఎదుగుటకు సహకరిస్తాయని నమ్ముతున్నాం.

✶ మార్గము విడిచినవానికి కఠినశిక్ష కలుగును. గద్దింపును ద్వేషించువారు మరణము నొందుదురు

చదవండి చదివించండి
అనేకులకు తెలియజేయండి దేవునిలో బలపర్చండి

ఆగష్టునుండి...

క్రైస్తవనాడు బైబిల్లో గల అనేక లోతైన లేఖన మర్మాలతో కూడిన వివరణలతో ఎందర్నో మేల్కొలుపుతుందని తెలియజేసే మీరు మీ అభిప్రాయాలు మాతో పంచుకొనుటకు ఉత్తరాలు వ్రాయండి

**మీ ఉత్తరాలు పంపాల్సిన చిరునామా**

**CHRISTAVANAADU**
POST BOX - **405**, WALTAIR R.S.
VISAKHAPATNAM - 530 004

త్వరలో

## అనాథలను అక్కున చేర్చుకొనే సిస్టర్ విజయ చిత్రాంజన్ సేవాజీవితం.... ఎందరికో మాదిరి!



## క్రీస్తు పరిచర్యలు రహస్యమా? బహిరంగమా?

1.కొందరు సేవకులు(?!) తమ పరిచర్యలు దేవునికి తెలిస్తే చాలు ఎవరికీ తెలియక్కర్లేదు అంటుంటారు. ఇలా మాట్లాడువారు సాతాను తంత్రాలకు పడిపోయిన వారేనా? లేక దేవుని జ్ఞానాన్ని లేఖనాధారంగా అవగాహన చేసుకోనివారా?

2.దేవుని పేరిట వచ్చే విరాళాలు ఇంజనీరింగ్ కాలేజీలు, అస్పత్రులు, నర్సింగ్ కాలేజీలు, స్కూళ్ళగా మారిపోవుట దేవుని సేవేనా? అలా ఆస్తులనుగా మార్చుకొంటున్న వారు సేవకు ఆటంకులా? లేక ప్రోత్సాహకులా? వీటన్నిటి విషయమై బైబిలేమంటోంది?

వీలునుబట్టి క్రైస్తవనాడు లో త్వరలో? వివరిస్తాం.
చదివి అనేకులచే చదివించండి. మరనేకులకు తెలియజేయండి.

క్రైస్తవనాడుకు చందాలు కట్టినవారు తగురీశీదు పొందండి. ఏజంటుని ఐడెంటిటీ కార్డు చూపమనండి. మోసం జరగకుండుటకై వెంటనే ఫోన్ చేసి నమోదు చేసుకోండి .
ఫోన్ చెయాల్సిన నెంబర్లు : 9346960601,9393121588, 9849134647,

క్రైస్తవనాడులో వచ్చు అడ్వర్టైజ్‌మెంట్లకు స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించి తెలుసుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది.
ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్నక్లెయిములతో ఈ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

పుచ్చుకొనుట కంటే ఇచ్చుట ధన్యతన్న బైబిలు వాక్యాన్ని నెరవేర్చండి చందాలు పంపండి

